

# ఆటకట్టు

వి. వేంకట సూర్యనారాయణమూర్తి

రామచంద్రపురం
13—7—78

"శ్రీ శేఖరం గారికి,

నమస్కారములు. కులాసాగా ఉన్నారని తలుస్తున్నాను. నేను ఆరోజు రామచంద్రపురం చేరేటప్పటికి రాత్రి మూడు గంటలయింది. ఒక్కదాన్నే ఇంటికి వెళ్ళడానికి భయపడినా, వెళ్ళక తప్పదు కదా! ఆ చీకట్లో రిక్షా కూడా లేదు. నడిచి వెళ్ళాను. ఆ రోజు మీరు బలవంతంగా కాకినాడలో ఆపి సెకండ్ షోకి తీసుకెళ్ళ ం టే నేను ఎనిమిదింటి కల్లా మా ఇంట్లో ఉండి ఉందును. పోన్లెండి — గతం నాస్తి. ఆరోజు మా ఇంటి దగ్గర సర్ది చెప్పలేక చచ్చాను. బస్సు దొరకలేదని చెప్పి నమ్మించేటప్పటికి ప్రాణం పోయినంత పనయింది. నా మీద ఇంట్లో నమ్మకం ఉంది కాబట్టి సరిపోయింది. మీ వల్ల ఇంట్లో అబద్ధం చెప్పవలసి వచ్చింది.

నా ఉద్యోగం విషయంలో మీరు చేసిన సహాయం మరచిపోలేను. మీ పూన్కనే నాకు 'పోస్టింగు' ఇచ్చినందుకు నా కృతజ్ఞతలు.

ఇక్కడ నేను పని చేసే బడి మా ఇంటికి దగ్గరే. అంతా చిన్న చిన్న పిల్లలు. హాయిగా కాలక్షేపం అవుతూంది. అప్పుడప్పుడు ఇబ్బంది పెడతారనుకోండి. అయినా ఫరవాలేదు.

మీకు వీలయితే జవాబు రాయండి. నా అడ్రసు కవరు మీద ఉంది.

ఉంటాను మరి. —వేణి."

* * *

**దాంపత్య సుఖంలేని నిరాశాజీవికి!**

మహా దేహ శక్తిరాజ్ లేహ్యం: దీనిని సేవించిన చిన్నతనమునందలి చెడు అలవాట్లవలన కలిగిన ధాతునష్టం హరించి కండపుష్టి, ఆరోగ్యము, బలము, దాంపత్య సుఖము, నరముల పటుత్వం, దేహదారుఢ్యం, ఉత్సాహం, చురుకుదనం కలుగును. వీటన్నిటిని త్వరిత గతిని సమకూర్చు గల దివ్య ఔషధం— 40 దినములకు తపాల ఖర్చులతో రూ. 20—00.

**KASTHURI SIDDALAYA (A)**
34. K.G. St., Ist Lane, Madras-1

పుష్టికి
జ్ఞానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
**జీవామృతం**
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
**ఆయుర్వేదాశ్రమం**
లిమిటెడ్

తాజాదనపు మరియు ఎల్ల వకాలము
పరిమళమునకు
వాడండి
**రంభ**
మరికొ ళందు, ఇంటిమేట్
ఇతర సెంట్లు




Mfgrs :
**Ramba Cosmetics,**
Adayar,
**MADRAS - 600 020.**

కాకినాడ
16—7—78

"ప్రియమైన బేబీకి,

నీవు వ్రాసిన ఉత్తరం అందింది. జ్ఞాపకం పెట్టుకుని ఉత్తరం వ్రాసినందుకు నా థాంక్స్. నేను నిన్ను బలవంతంగా అపి సినిమాకి తీసుకెళ్ళానా, అర్థమేమయినా ఉందా ఆ మాటకి. అందమయిన అరవిచ్చిన గులాబీ పువ్వులాంటి ఆడపిల్లని బలవంతం చేస్తే ఏమవుతుందో నాకు తెలుసు. (అపార్థం చేసుకోకు. అనుభవం మీద కాదు చెబుతూంట. పుస్తక పరిజ్ఞానం వల్ల). అన్యాయంగా అబద్ధాలాడేస్తున్నావు. నువ్వారోజు ఆఫీసు కొచ్చావు ఎపాయింటుమెంటు ఆర్డరు కోసం. వెంటనే టైపు చేయించి నీకిచ్చాను. ఆ ఆర్డరు తీసుకొని నా సీటు దగ్గరే మాట్లాడుతూ కూర్చున్నావ్-అవునా! నేను సీటు కట్టేయబోతున్నాను అయిదింటికి. అప్పుడే మా ఆఫీసరు కేంపు నుంచి వచ్చాడు. అక్కడికీ "చీకటి పడుతూంది మీరు వెళ్ళండి" అన్నాను. ఫరవాలేదు లెండి. మా వూరికి తెల్లవార్లూ బస్సులున్నాయి అన్నావు. ఈ లోగా మా ఆఫీసరు బయటికి వెళ్ళిపోయాడు. టైము చూసుకొంటే ఏడు దాటింది. బయటి కొచ్చాక నీతో నే నేమన్నాను? "ఎలాగూ ఆలస్యం అయింది కదా—భోజనం చేసేద్దాం రండి" అన్నాను. మొహమాట పడుతూంటే బలవంతం చేశాను. దేనికి? భోజనానికి! అంతే కదా! నిజమేనని ఒప్పుకుంటావా? సరే, అక్కణ్ణించి బయటి కొచ్చాం. అక్కడేమన్నాను? "ఈరోజు ఫస్ట్ షోకి 'మల్లీశ్వరి' చూద్దామనుకొన్నాను. అఖరిరోజు సరిగ్గా ముహూర్తం చూసుకుని తగలడతాడు కొంపలంటుకున్నట్టు" అన్నాను. అని నోరూరుకోక "మీరూ వస్తారా! ఎలాగూ బస్సులు తెల్లార్లూ ఉంటాయన్నారు" అన్నాను.

అప్పుడు నువ్వేమన్నావో జ్ఞాపకం, ఉందా?

"మల్లీశ్వరి నేనూ చూడాలనుకొన్నాను గానీ—సెకెండ్ షోకి ఒంటరిగా" అన్నావు.

"ఒంటిగా ఏమిటండీ? నేను సాయం లేనా" అన్నాను. అన్నాక "అలాగే" అని అన్నావు. దానికే 'బలవంతం— బలాత్కారం' అంటూ వ్రాస్తావేమిటి తెలుగు సినిమాలో లాగ!

ఇహపోతే నేను నీ ఉద్యోగం విషయంలో గొప్ప సహాయమేం చెయ్యలేదు. అదృష్టవశాత్తు మా వూళ్ళో ఖాళీ ఉంది గాబట్టి నిన్నక్కడ 'పోస్ట్' చేశారు. ఆ విషయం ఇక మీదట రాయకు.

సరే సినిమాకి వెళ్ళాం. ఒక పెళ్ళికాని ఆడపిల్ల పరాయి మగాడితో (సారీ! నా ఉద్దేశం పెళ్ళయిన ఆడపిల్ల పరాయి మగాడితో వెళ్ళచ్చు అని కాదు) ఏటిగ్గా సినిమాకి వచ్చి ఎంత భయపడుతుందో ఆరోజు చూశాను. ఏమీ లేకపోయినా కథిలల్లేయడంలో మన వాళ్ళకి ఎదురు లేదు. ఆ సంగతి తెలిసి కూడా 'ఈ అమ్మాయితో సినిమాకి ఎందుకొచ్చాన్రా బాబూ' అని కూడా అనుకోక పోలేదనుకో.

పాపం! చీకట్లో — తెల్లారి మూడు గంటలకి ఇంటి కెళ్ళావా! అయామ్ సారీ! ఆరోజు రాత్రి 'పోనీ నేను వచ్చి రామచంద్రపురం దిగబెడతాను' అంటేనీవు అక్కర్లేదన్నావు. నీవు ఒప్పుకుంటేనే సినిమాకి తీసుకెళ్ళాను. అయినా పొరబాటు నాదే. నే నడిగాను గాబట్టి రాకపోతే నేనే మయినా అనుకొంటానేమో నని మొహమాటం వల్ల నీవు వచ్చి ఉంటావని ఇప్పుడనిపిస్తూంది. ఏమయినా — గతం నాస్తి అని రాశావుగా. మరిచిపోతాను. చాలా హాస్యం కొట్టేసు— ఉత్తరంలో పేలు చేసుకొని త్వరలో ఉత్తరం రాస్తావని ఆశిస్తున్నాను.

ఉంటాననక తప్పదు మరి.

ప్రేమతో, నీ
—శేఖరం."

* * *

రామచంద్రాపురం
20—7—78

"శ్రీ శేఖరం గారికి,

మీ ఉత్తరం—పెద్ద జవాబే వ్రాశారు కానీ ఆ ఉత్తరంలో నే నాశించిందేమీ కనబడలేదు. మీ కర్థమయే ఉంటుందను కొంటాను. ఈసారి రాసే ఉత్తరంలో వివరంగా వ్రాస్తారని ఆశిస్తాను ఇక్కడ కులాసాగానే ఉన్నాను.

మీరు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా పాటాలు చెప్ప బుద్ధి కావడం లేదు. ఏ పనీ చెయ్యాలనిపించడం లేదు. దీన్నే మంటారో ఏమిటో! ఎప్పుడూ నాకు అనుభవంలో లేనిది ఇది. నిద్ర పోదామంటే కళ్ళముందు మీ రూపం కనపడి నిద్రపోనివ్వడం లేదు. (అపార్థం చేసుకోకండి. అంత భయంకరంగా ఉన్నారని కాదు) ఏం చెయ్యమంటారు చెప్పండి? మిమ్మల్ని మళ్ళీ ఒకసారి చూడాలనుంది. ఇక్కడికి దగ్గర్లోనే మీరున్నా నాకు ఎంతో దూరం అనిపిస్తూంది. ఒసారి రాకూడదూ! వద్దులెండి. మీరు వచ్చినా వచ్చేస్తారు. ఇక్కడ మా వాళ్ళంతా ఉన్నారు. నేనే వచ్చి కలుస్తాను. మళ్ళీ సినిమా— గినిమా అని అనకండి. వచ్చి మిమ్మల్ని చూసి వెళ్ళిపోతా నంతే! ఎప్పుడు వచ్చేది మళ్ళీ వ్రాస్తాను.

'ఇక ఉంటాను మరి' అని రాయడానికి బాధగానే ఉంది.

ప్రేమతో
—మీ బేబీ."

* * *

కాకినాడ.
23—7—78

'ప్రియాతిప్రియమయిన బేబీ,

నీ ఉత్తరం చదివాక కాసేపు నా గుండె కొట్టుకోవడం మానేసింది. ఈసారి వ్రాసే ఉత్తరం వివరంగా వ్రాస్తారని ఆశిస్తాను' అని వ్రాశావు. ఏం వివరమో పాడో నాకేం అర్థం కావడం లేదు. నువ్వే రాయకూడదూ. నా దనలే పట్టి బుర్ర.

నువ్వు మొట్టమొదలుగా ఆఫీసులో నాక్కనిపించినప్పుడు "ఎవరబ్బా ఈ సుందరి?" అనుకున్నాను. తరా నువ్వు నా దగ్గరికే వచ్చి పలకరిస్తే నీతో మాట్లాడే అదృష్టం కలిగినందుకు పొంగిపోయాను. నీతో మాట్లాడుతూ నేను వ్రాసిన ఫైల్సన్నీ వార్నింగులతో తిరిగొచ్చాయి. తీరా చూస్తే ఆ ఫైల్సులో ఏం రాశానో నాకేం అర్థం కాలేదు వేసేదో వాక్కపిపించి నీ పనులు పాడు చేసు

న్నానని రాశావు. మరి నా విషయం. నువ్వు జ్ఞాపకం వస్తే చాలు నాకు నిజంగా మతి పోతూంది. నీ నవ్వు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా మళ్ళీ ఎప్పుడో ఆ నవ్వుల పువ్వులు చూసే భాగ్యం అని తపిస్తున్నాను. త్వరలోనే నాకా అదృష్టం కలిగిస్తావని కోరుకుంటున్నాను. నువ్వు నవ్వినప్పుడు నీ బుగ్గ సొట్టపడుతుంది. చూశావా అప్పుడు నాకేమని పిస్తుందో తెలుసా!... రాయనులే. ఇక్కడికి నువ్వొచ్చినప్పుడు చెబుతాను. నువ్వు నా మనస్సులో పీటం వేసుక్కూచోడాని క్కారణం — నీ నవ్వే. నాకు ప్రేమలేఖ వ్రాయడం చేతకాదు. ప్రొద్దుట్నుంచి సాయంత్రం దాకా దిక్కుమాలిన ఆఫీసు కాగితాలూ, బిల్లులూ రాయడం ఈ నాలుగేళ్ళ నుంచీ అలవాటయిపోయిందీ గానీలేకపోతే నీ నవ్వంత అందమయిన ప్రేమలేఖ వ్రాసేద్దును మరి.

నువ్వు నిన్న రాత్రి నాకు కలలో కనిపించి నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేశావు. తెల్లగా, స్వచ్ఛంగా, కొంగలా అందంగా ఉండే నీకు ఆ అందమయిన నవ్వు మరింత సొగసుగా కుదిరింది.

ప్రేమలేఖ రాస్తే ఆ లేఖలో ప్రియురాల్ని వర్ణించాలట కదూ—నాకు తెలీదు. మా కొలీగ్—అదే నువ్వొచ్చినప్పుడు మనకి కాఫీలు పంపించాడు చూశావా—భాస్కర్రామ్మూర్తి చెప్పాడు. 'ఏమని వర్ణించాలో చెప్పరా' అన్నాను. 'అమ్మాయి ఎలా ఉంటుందో తెలీకుండా ఎలా చెప్పన్రా పిచ్చి తండ్రీ' అంటూ నా వంక వెర్రి వెంగళప్పను చూసినట్టు చూశాడు. నీ గురించి చెప్పేద్దా మనుకున్నాను కానీ, వాడుత్త అల్లరి మేళం. అందుకని చెప్పలేదు.

మరిచిపోయాను, ఆ రోజు నాకు కలలో కనిపించిన రోజు నువ్వెలా ఉన్నావో తెలుసా! నీ తెల్లటి శరీరాన్నంటిపెట్టుకున్న ఎర్రటి చీర—ఎంతదృష్టమో ఆ చీరది. నల్లకలువల్లాంటి కళ్ళు. సన్నటి, నున్నటి గడ్డం. మీగడ తరకల్లాంటి నున్నటి బుగ్గలు. కుడి బుగ్గపై చిన్న సొట్ట. అప్పుడు నువ్వు నవ్వుతున్నావులే. ఇకపోతే పెదాలు — పెదాలా అవి? మెరుస్తూ తడి ఆరకుండా కమలాపండు తొనల్లా ఎర్రగా నోరూరిస్తూ ఉన్నాయి. ఇంకా వర్ణించాల్సినవి ఉన్నాయనుకో. కానీ ధైర్యం చాలడం లేదు.

నిన్ను వర్ణించడానికి నా మాటలు చాలవు. అసలు నువ్వు నడిస్తే అందం. మాట్లాడితే అందం. నీ పెదవి విరుపులోనూ, నీ కంటి కదలికలోనూ అందం ఎగిసి పడుతుంది. నీ చిటికెన వేలు కదిల్చినా అందమే. అసలు నువ్వే అందానికి అందం. దానికి తగ్గట్టు నీ నవ్వు సెలయేరు గలగలా పారినట్టూ, పారిజాతాలు పరిచినట్టూ... అబ్బ! దేవుడు నీ కెంత అందమైన వరం ఇచ్చాడు.

నువ్వు అన్యథా భావించకుండా ఉంటే ఒక మాట. ఇప్పటికే చాలా చనువు తీసుకున్నాను. నాతో జీవితాన్ని పంచుకోనడానికి నీకేమయినా అభ్యంతరాలున్నయ్యా? నాలుగు రోజుల పరిచయానికే ఇలా అడిగానని అనుకోకు. నా జీవితంలోకి నువ్వు అడుగు పెడితే నా కంతకంటే అదృష్టం ఇంకోటి లేదు. ఒంటరిగా—నిరాశగా ఉన్న నాకు 'తళుక్కు'మని మెరుపులా కనిపించావు. ఆ 'మెరుపు' గురించి ఆశ పడ్డం తప్పేమో నాకు తెలీదు కాని నా ఆశ

## సముద్రం గర్జిస్తోంది

విశాఖలో సముద్రం
కసిగా గర్జిస్తోంది
అంతస్తుల సౌధాలున్న
అందమైన యీ పట్టణంలో
ఎందరో పేదలు
పేవుమెంటు పై
పూరిళ్ళలో ఉన్నారనా?
హుందాగా ఉన్న డాల్ఫిన్సు నోస్
క్రింద
రెక్కాడితే కాని
డొక్కాడని రేవు కార్మికులు
జట్టీల పైననే నిద్రిస్తున్నారనా?
కాదు కాదు
మరెందుకు గర్జిస్తోంది
విదేశీ నావికులు
వీధులంట తిరుగుతుంటే
వారి బూట్లతడి నెత్తిన జల్లుకొని
పైస లడుక్కుంటున
పేద పడుచులను చూచింది
అందుకే అందుకే
విశాఖలో సముద్రం
కసిగా గర్జిస్తోంది

– తుంగతుర్తి
విశ్వనాధ శాస్త్రి

నిరాశ కాకుండా చేసే శక్తి నీకే ఉంది.

నీ అంగీకారం గురించి ఎదురుచూస్తూ ఉంటాను.

విత్ థౌజండ్ కిస్సెస్...

నీ శేఖరం."

* * *

రామచంద్రపురం
26—7—78

"ప్రియమైన శేఖరంగారికి,

మీ ఉత్తరం... పాపం చాలా శ్రమ పడ్డారులా ఉంది ఉత్తరం రాయడానికి. అదే ఏ 'డ్రాఫ్ట్' అయితే ఆఫీసులో కూర్చుని మీ కొచ్చిన భాషంతా ఉపయోగించి నాలుగు నిమిషాల్లో రాసి ఉందురనుకుంటాను.



మీ ఉత్తరంలో నేను స్వచ్ఛంగా తెల్లగా కొంగలా ఉన్నానని రాస్తారా. ఆ కొంగ కంటే అందమయిన పక్షి మీ దృష్టిలో లేదా? లేకపోతే కొంగలా పొడుగ్గా ఉన్నానని ఆక్షేపిస్తున్నారా? లేక మీతో ఆ రోజు హోటల్లో భోజనం చేసినప్పుడు 'చేపలు' తిన్నానని ఎగతాళి పట్టిస్తున్నారా.

అహా! అయితే నా నవ్వు అంత అందంగా ఉందన్న మాట. నే నెప్పుడూ గమనించనే లేదు. మీ ఉత్తరం చదివాక అద్దంలో నవ్వి చూసుకున్నాను. నిజమే సుమండీ. బాగానే ఉంది నా నవ్వు. అయితే మీకు నా అందం తప్పించి నాలో ఇంకేమీ నచ్చ లేదన్నమాట. సరే, ఏదో ఒకటి నచ్చింది మీకు నాలో.

అయితే ఏమిటటా? మీతో జీవితం పంచుకో మంటారు—అంతేనా? బాగానే ఉంది అబ్బాయిగారి పని. మీ ఉద్దేశం ఏమిటీ? 'అందంగా, ఎర్రగా బుర్రగా ఉన్నాను కదా—అడగ్గానే ఒప్పేసుకుంటుంది పెళ్ళికి అనుకుంటున్నారా? నాతో నిండా పది రోజుల పరిచయమయినా లేదు. ఎంత జోరు! పెళ్ళి దాకా వచ్చేశారే. నయం, పరిచయమయి ఇరవై రోజులు కానందుకు సంతోషిస్తున్నాను. లేకపోతే ఇంకా ఎక్కడిదాకా నడిపించి ఉందురో కథ?

నేను మీ కలలోకి వచ్చానా? నిజమే? ఎందుకండీ అబద్ధాలు? సరిగ్గా మీకు కల వచ్చిన రోజు—అంటే ఇరవై రెండు రాత్రి మీరే నా కలలో కొచ్చి అల్లరల్లరి చేసి, పైగా నేను మీ కలలో కొచ్చి మిమ్మల్నిబ్బంది పెట్టేసినట్టు పెద్ద కోతలు. మరునాడు పొద్దుటే అద్దంలో చూసుకుంటే ఇంకేముంది? బుగ్గంతా ఎర్రగా కందిపోయింది. కారణమేమిటబ్బా అని ఆలోచించాను. రాత్రి కల్లోకి తమరు వచ్చారని జ్ఞాపకం వచ్చింది. అయినా, మహానుభావా ఆ మీసాలేమిటి? కనీసం నాకల్లో కొచ్చినప్పుడయినా ఆ మీసాలు శుబ్బరంగా తీసేసి రాకూడదూ. బొద్దింకలు పాకినట్టు. ఈ సారి మీసాలతో కలలోకి వస్తే రానివ్వ నంతే. ఆఁ.

ఇకపోతే పెళ్ళి. అదెలా స్వామీ. నా గురించి మీకూ, మీ గురించి నాకూ సగం సగంకూడా తెలీదు. మీ సంగతి నాకు తెలీదు కాని, మా ఇంట్లో పెద్దవాళ్ళు మాత్రం ఒప్పుకోవాలి. 'హాహో! ఇంకే ముంది. బేబీ ఒప్పేసుకుంది. వాళ్ళ పెద్ద వాళ్ళని ఎలాగయినా ఒప్పించొచ్చు' అని అప్పుడే వూహా గానాలు మొదలెట్టకండి. నా కిష్టమున్నదా? అదిగో పళ్ళు నూరకండి. తీరా పెళ్ళి చేసుకున్నామే అనుకోండి. నే నిక్కడ, మీ రక్కడ. లేకపోతే ఎవరో ఒకరు రోజూ ఇరవై ప్లస్ ఇరవై మైళ్ళు ఆపసోపాలు పడుతూ దిక్కుమాలిన ఆర్. టి. సి. బస్సుల్లో రావాలి. నిజమే నంటారా. 'అలాకాదు, నిన్ను కాకినాడ ట్రాన్స్‌ఫర్ చేయిస్తాను' అంటారు. నిజమే ననుకోండి. మీ కిన్‌ఫ్లూయెన్సు ఉన్నట్టే ఉంది. ట్రాన్స్‌ఫర్ చేయించగలరుకూడా. కాని. . .

'ఇన్‌ఫ్లూయెన్స్' అంటే జ్ఞాపకం వచ్చింది. మీరు నా కో సాయం చేయాలి. మా అన్నయ్య వెస్ట్ గోదావరిలో పని చేస్తున్నాడు. వాడికి ఆర్నెల్ల క్రితం తను పని చేసే సమితి నుంచి ఇంకో సమితికి 'ట్రాన్స్‌ఫర్' అయింది. ఆ బీ. డీ. వో. ఎవరో

A hair darkener with a difference
Loma REGD.
darkens your hair with loving care
Loma, as it darkens your hair, cares for it, too! Not just a hair dye but an excellent hair dressing to keep your hair well-groomed with an exquisite fragrance, you'll always love. Unlike hair dyes, it's not just a colour 'coverup'. That's why when the hair grows, LOMA does not allow grey hair to show at the roots

Loma REGD.
the World's most trusted Hair Oil-Cum-Hair Darkner
Sole Distributors & Exporters
M.M. KHAMBHATWALA,
Ahmedabad 1 (India)
సా కి సు :
కె. అమ్మగ మొదలియార్
అండ్ కిం
బందరు వీధి, మద్రాసు-1.

పరమ దుర్మార్గుడట. మా అన్నయ్య ఎల్. పీ. సీ. ఇంకా పంపలేదట. వాడు గోల చేసేస్తున్నాడు జీతం రాక. వాడి కిద్దరు పిల్లలుకూడాను. మా నాన్నగారే ఎలాగోలా డబ్బు సర్దుతున్నారు వాడికి. అయినా ఆఫీసర్లకి పెళ్ళాం పిల్లలూ, దయా, దాక్షిణ్యమూ ఉండవటండీ. పైగా ఆ బీ. డీ. వో.కూడా గుమాస్తా ఉద్యోగం చేస్తూనే మెల్లెక్కి బీ. డీ. వో. అయ్యాడట. రాక్షస ప్రీస్నుగ. అసలు కారణ మేమిటంటే మా అన్నయ్యకి కొంచెం 'జనతా' పిచ్చి. ఆ బీ. డీ. వో. ఏమో 'ఇందిరా కాంగ్రెస్' మనిషట. ఎవడేం చెప్పాడో కానీ మా అన్నయ్యని అక్కడున్నన్నాళ్ళూ కాల్చుకుని తిన్నాడట. వాడు కిందా మీదా పడి అక్కడినుంచి ట్రాన్స్ఫరు చేయించుకుంటే వాణ్ణిక కాల్చుకు తిండం కుదరక ఇలా మాడ్చి చంపుతున్నాడట. 'ఎల్. పీ. సీ. లేందే జీతం రాయరు బాబోయ్' అని మా అన్నయ్య గోల. కలెక్టరు దగ్గర నుంచి అందరుపై అధికార్లకి కాగితాలు పెట్టినా ఆ యముడు మాత్రం మా అన్నయ్య ఎల్. పి. సీ. పంప లేదట. మా అన్నయ్య ఆ బీ. డీ.వోని పెట్టని శాపనార్థం లేదు. ఏం చేస్తాడు చెప్పండి కడుపు మండి అంటున్నాడు.

ఏమండీ! అంద రాఫీసర్లూ అంత అమానుషంగా ఉంటా రంటారా. లేకపోతే ఇంట్లో కట్టుకున్న పెళ్ళాం పోరు భరించలేక, ఎదురు చెప్పే దమ్ముల్లేక ఇలా ఆఫీసులో గుమాస్తాలని ఆ కాసేపూ పెళ్ళాలనుకుని కాల్చుకు తింటారా? ఏం లేదు—మీకెక్కువ ఆఫీసర్లతో అనుభవం ఉంది కదాని అడిగాను. ఇంతకీ చెప్పే దేమిటంటే సదరు ఆఫీసరు పేరు . . . ఆఁ. . . వామనమూర్తి అట. పైగా మన జిల్లా నుంచే అక్కడికి వెళ్ళాడట. మీకే మయినా ఆయన తెలిస్తే ఆ ఎల్. పీ. సీ. వచ్చే ఏర్పాటు చేద్దురూ. ఏమీ లేదు. 'హెడ్ ఆఫీసు'లో ఉంటున్నారు కదా, తెలిసి ఉంటుందని అడిగాను. ఒక వేళ సదరు వామనమూర్తిగాని మీ రభిమానించే ఆఫీసరు అయితే పైన వ్రాసిన వాటిని మనసులో పెట్టుకోకండి.

మా అన్నయ్య పేరు ఎస్. జానకి రామారావు.

పోతే మన పెళ్ళి—అంతే కదూ. తరవాత తీరుబడిగా వ్రాస్తాను.

నా నవ్వు చూడాలని ఉందన్నారుగా. అందుకే ఈ ఫోటో పంపుతున్నాను. అందాకా—అంటే కల నిజమయ్యే దాకా ఈ ఫోటోలో నవ్వే మీకు ఇవ్వగలను.

ఉంటాను.

ప్రేమతో
—మీ బేబి."

• • •

కాకినాడ
31—7—78

డియర్,

నీ ఉత్తరం అందింది. ఒకసారి చదివితే అర్థం కాలేదు. ముందే చెప్పానుగా మట్టి బుర్ర అని. రెండోసారి చదివితేగానీ అర్థం కాలేదు. డొంక తిరుగుడుగా జవాబివ్వడంలో నీకు నువ్వే సాటి. నువ్వు గనక నా జీవిత భాగస్వామిని కాబోయిన పక్షంలో నీకు జవాబు చెప్పడానికి నేను తడుముకోవాల్సిందే.

అయినా ముచ్చటగా ఉత్తరం రాశావు. బాగానే ఉంది. కాని అదే ఉత్తరంలో ఆ వామనమూర్తి గురించి ఎందుకు రాశావు. వేరే ఉత్తరం రాలే పోయావా? వాడంటే నాకు మహా ఎలర్జీ! వాడో క్షుద్రుడు. చండాలుడు, నీచుడు. వాణ్ణి తిట్టడానికి అన్ని భాషల్లోని తిట్లూ కూడా చాలవు. అసలు వాడికి బి. డి. వో. ప్రమోషనిచ్చి ప్రభుత్వం పెద్ద తప్పు చేసింది. అలాంటి వాడు 'మీకు తెలుసా' అని రాశావు. బావుంది. వారు తెలియని వారు మన జిల్లాలోనే లేరు ( ఉద్యోగుల్లో ). వాడే సమితిలో పనిచేసినా ఆ సమితిలో ఉద్యోగులందరూ సెలవు పెట్టి వేరే చోటు వెతుక్కో వలసిందే. అంత పేరు సంపాదించి ఘనత వహించిన కర్కోటకు డాయన. పోతే మీ అన్నయ్య 'జనతా' అనీ, ఆ బీ. డి. వో 'ఇందిరా కాంగ్రెసు' అని ఏదో రాశావు. అది పొరబాటు. ఉద్యోగస్థులకి పార్టీ లేమిటి. నా మొహం. అసలు ఆ బీ.డీ. వోకి పార్టీలతో పనిలేదు. నువ్వూహించిన రెండోది కరెక్టు. వాడు ఇంట్లో పెళ్ళాం సాధింపులు పడలేక తెల్లారగానే ఆఫీసు కొచ్చేసి రాత్రి పది, పదకొండు దాకా ఆఫీసులో గుమాస్తాల్ని తోమి తోమి వదిలే వాడట. ఇక్కడ చెప్పుకోనేవారులే. ఆయన ఇంటి దగ్గర భోజనంచేసి ఆఫీసులో చెయ్యి కడుగుతాడనే అపవాదు కూడా ఉంది. నిజమే అయ్యుంటుంది. దయా, దాక్షిణ్యం వాడి నిఘంటువులో లేవు. కనబడిన ప్రతీ వాణ్ణి పరమ శత్రువులా చూస్తాడు. మన జిల్లాలో సదరు వామన మూర్తి పనిచేస్తూ తన దగ్గర పనిచేసే ఒక సూపర్‌వైజర్నీ, ఇద్దరు గుమాస్తాల్నీ అధః పాతాళానికి తొక్కేశాడు. సార్థక నామధేయుడు. సస్పెండయిన ఆ సూపర్‌ వైజరు వెనకాల ఏ ఆధారమూ లేక పెళ్ళాన్నీ, పెళ్ళీడుకొచ్చిన ఇద్దరు ఆడపిల్లల్నీ దిక్కులేని వాళ్ళను చేసి బెంగతో చచ్చిపోయాడు. ఆ ఇద్దరు గుమాస్తాల ఉద్యోగాలూ పోయాయి.

అలాంటి పశువు మీ అన్నయ్య ఎల్. పి. సి. పంపితే ఆశ్చర్య పడాలిగానీ, పంపకపోతే ఆశ్చర్యపడ నక్కరలేదు. ఆ వామన మూర్తి బావ మరిది మన జిల్లాలోనే బీ. డీ. వోగా పని చేస్తున్నాడు. చాలా మంచివాడులే. అదృష్టవశాత్తూ ఆయన నిన్న మా ఆఫీసు కొచ్చారు. ఆయన దగ్గర ఉత్తరం తీసుకొన్నాను. అయినా మీ అన్నయ్య ఏ సమితి నుంచి ట్రాన్స్‌ఫర్ అయ్యాడో రాయలేదేం. పేర్లయినా రాశావు. సంతోషం. బావమరిది అంటే వామన రావుకి చచ్చేంత భయం. ఎంతయినా భార్య అన్నగారు కదా! అందుచేత ఆ ఉత్తరం పంపిస్తున్నాను. ఆ ఉత్తరం మీ అన్నయ్యకు పంపించు. ఉత్తరం చూసిన వెంటనే 'తెల్ల ఈశ్వరి'ని చూసిన త్రాచు పాములాగా అయిపోయి మీ అన్నయ్య రికార్డంతా చేతి కిచ్చేస్తాడు—సరేనా!

పోతే నీ ఫోటో చాలా బావుంది. ఫోటోగ్రాఫరెవరోగాని చాలా బాగా తీశాడు. అబ్బ! ఏం నవ్వు! మంచి ముత్యాల వాన కురిసినట్టు ఉంది. నీ అందమయిన ఫోటో పంపి నాక్కాస్తయినా మన శ్శాంతి కలిగించినందుకు థాంక్స్. నీ ఫోటో నా పర్సులోనే పెట్టుకుని ఉదయాన్నే లేవగానే నీ ఫోటోనే ముందు

చూస్తున్నాను. నీ నవ్వు చూస్తుంటే ఏవో కోరికలు. ప్చ్ ... ఏం చేస్తాం?

నీ కోరిక మేరకు మీసాలు తీయించేసి ఆఫీసులో నవ్వులపాలయ్యాను. భాస్కరరామ్మూర్తి నన్ను 'శేఖర్' అని పిలవడం మానేసి 'మహేంద్రా!' 'ఇంద్రా!' అని పిలిచి ఏడిపిస్తున్నాడు.. అంతా నీవల్లే

నువ్వు ఈ ఉత్తరం అందగానే సెలవు పెట్టి వచ్చేయ్. నీతో కాస్సేపయినా మాట్లాడకపోతే నేనిక బ్రతకలేను. ప్లీజ్. ఈ దీనుడి చిన్న కోరిక. మన్నిస్తావు కదూ!

విత్ థౌజండ్ కిస్సెస్.

—నీ శేఖర్.''

• • •

రాజమండ్రవపురం
6—8—78

''శ్రీవారికి అని రాయాలని ఉంది గానీ ఇంకా రాసే హక్కు రాలేదుగా! అందుచేత

ప్రియమైన శేఖర్!

మీ ఉత్తరం... ఆ బీ. డీ. వో. గురించి తప్ప ఉత్తరంలో ఇంకేమీ వ్రాయలేదు. ఎంతయినా గుమాస్తా బుద్ధి పోనిచ్చుకున్నారు కాదు. మీరు పంపిన 'రికమండేషను లెటరు' ఆ రోజే మా అన్నయ్యకు పంపించాను. నిన్ననే వాడి దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం చదువుకొని మా వాడి మీద ఎంతో ప్రేమ ఒలకపోసి మా అన్నయ్య కాగితాలన్నీ ఇచ్చేశాడట. మా అన్నయ్య నన్ను ఎంతో మెచ్చుకుంటూ రాశాడు. పాపం, మీకు దక్కవలసిన మెప్పంతా నేనే పొందాను.

మీసాలు తీసేసినందుకు చాలాఆనందంగా ఉంది. 'ఇంద్రా' అని పిలిచాడు భాస్కరరామూర్తి అని చదివి నవ్వలేక చచ్చాను. అవును, సినిమాలో ఇంద్రుడిది బోడి మూతికదా!ఉడుక్కోకండి. నాల్రోజులు పోతే అదే అలవాటవుతుంది. ( ఇంద్రా అని పిలిపించుకోవడం కాదు. ) మీకు మీసాల్లేకపోతేనే బావుంటుంది.

నన్ను రమ్మని రాశారు? బాగానే ఉంది. మరి నాకు సెలవు? ఆదివారం సెలవే ననుకోండి. మీకూ ఆ రోజు సెలవే కదా. ఎలాగ— ఎప్పుడు—ఎక్కడ కలుసుకోవడం. అయినా తొందరపడితే ఎలా? విరహాగ్నిలో దహింపబడితేనే గాని ప్రేమ బలపడదంటారు. అందుచేత అట్టే తొందరపడకండి. నేనే ఎప్పుడో హటాత్తుగా ప్రత్యక్ష మవుతాను.

నేను ఒక పది రోజుల్దాకా మీకు ఉత్తరం రాయలేను. మీరూ రాయొద్దు. ఎందుచేతంటే నేనిక్కడ ఉండను పది రోజులూను. మా అక్కయ్యకి సుస్తీ చేసిందట. ఏదో ఆపరేషన్ చేస్తారట. అందుచేత 'తుని' వెళ్తున్నాను. మా అమ్మగారు వెళ్దామనుకొంటే ఆవిడ ఆరోగ్యం సరిగా లేదు. అందుకని నన్ను వెళ్ళమన్నారు. అక్కడ మా బావగారికి వెనకాల పెద్ద దిక్కు లేదు. పైగా ఇద్దరు చిన్న పిల్లలు. అందుచేతపదిరోజులు సెలవు పెట్టాను. ఉద్యోగంలో జేరి నెలన్నా కాలేదు—అప్పుడే సెలవా అనుకొంటున్నారు కదూ. మా ఆఫీసరుగార్ని అడిగాను. వెళ్ళమని అన్నారు.

అందుచేత తమరికి ఉత్తరం రాయడం కుదరదు.

## నేను

లోకంలో ఉండలేను
లోకులతో మనలేను
తెలిసి కూడ వ్రేస్తాను
తెలవారు తుందని
నేటికన్న రేపు మెరుగు
మాట నాకు యాదిరాగ
కనుమూతును రాతిరంత
ఇనుడేగిన పిదప నేను

- వెల్లుర్తి మాణిక్యారావు

తిరిగి వచ్చేటప్పుడు కాకినాడలో దిగుతాను. అంత వరకూ ... అంతే మరి!

తుని అడ్రసు మీకు ఇవ్వడం లేదు—మీరు అక్కడికే ఉత్తరాలు రాసేస్తారు. అందుచేత...

నే నొచ్చేదాకా కాస్త ఓపిక పట్టండి. దేవుడు మేలుచేస్తే త్వరలో మా పెద్దవాళ్ళు మాట్లాడడానికి మీ దగ్గరకి రావచ్చు.

ఉండనా మరి.

ప్రేమతో ...
—మీ బేబి.''

• • •

రామచంద్రపురం
18—8—1978

''శ్రీ శేఖరంగార్కి,

నేను అనుకున్న తేదీ కంటే రెండ్రోజులాలస్యంగా వచ్చాను. మీరు కులాసాగానే ఉన్నారని అనుకొంటున్నాను. నేను వచ్చేటప్పుడు కాకినాడలో దిగి మీ దగ్గరకి వద్దా మనుకున్నాను. కాని ఎందుకో రావాలనిపించలేదు. కారణం కూడా చెబుతాను.

తునిలో నా కాట్టే కాలక్షేపం అయ్యేది కాదు. అక్కయ్య హాస్పిటల్లో ఉండేది, ఇంటి దగ్గర పిల్లల్ని పరిమాడ్డమూ — వంటా పీటితోనే సరిపోయేది నాకు.

## తప్పదు!

ఉషస్సుకీ తమస్సుకీ
గులాబీకీ ముళ్ళకీ
శ్రీ గంధానికీ స ర్పానికీ
పదానికీ పంకానికీ
అలాగే—
సుఖానికీ దుఃఖానికీ
దాంపత్యం తప్పదు!

- ద్వా. నా. శాస్త్రి

ఇక్కడా నాకో మంచి స్నేహితురాలు దొరికింది. అక్కయ్య ఇంట్లో లేదు కదా. ఒక రోజు నలుగురమ్మాయిలు ఇంచుమించు నా ఈడు వాళ్ళే—పేరంటం పిలవడానికొచ్చారు. అక్కయ్య హాస్పిటల్లో చేరినట్టు వారికి తెలీదట. నాకు బొట్టు పెట్టి నన్ను రమ్మన్నారు. అందులో ఒక అమ్మాయి బలే అందంగా ఉంది లెండి — 'సాయంత్రం నే నొచ్చి తీసుకెళతాను రెడీగా ఉండండి' అంది. అలాగే అన్నాను. సరిగ్గా నాలుగ్గంటలకి ఆ అమ్మాయి వచ్చింది. అక్కయ్య బాగా తెలుసునట. పిల్లలకి గబగబా బట్టలు తొడిగి తనే ముస్తాబు చేసింది. పిల్లల్ని తీసుకొని వెళ్ళాను పేరంటానికి. అలా అయింది ఆ అమ్మాయితో పరిచయం.

మాటల్లో నా పేరడిగింది. చెప్పాను. ఆ అమ్మాయి 'పేరు మాధవి' అని చెప్పింది.

ఏదేదో రాస్తానని వూహించుకుని అవేవీ ఈ ఉత్తరంలో కనబడక పోయేసరికి కోపం వచ్చి ఈ ఉత్తరం చింపేయకండి. నిదానంగా చదవమని కోరుతున్నాను.

మర్నాడు మళ్ళీ వచ్చింది మాధవి. కాసేపు కూర్చుని వాళ్ళింటికి రమ్మని పోరు పెట్టి లాక్కుపోయింది... ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఎంతో ఆప్యాయంగా పలకరించారు. మాధవి ఇంట్లో కెళ్ళినప్పుడు వాళ్ళమ్మగారు చెప్పింది—''మాధవికి పెళ్ళయి రెండేళ్ళయిందని. ''మరి ఆయ నెక్కడుంటున్నారు?'' అని అడిగాను. ''కాకినాడలో పనిచేస్తున్నా డమ్మా. మంచి ఉద్యోగమే. పెళ్ళయిన మూడు నెలలకే దీని బ్రతుకు తెల్లారిపోయింది. తను తీసుకెళ్ళడు— ఉత్తరం రాయడు. ఉత్తరం రాస్తే జవాబు రాయడు— తను రాడు. మాధవి నాన్నగారు మూడు నాలుగు సార్లు వెళ్ళితే ఏవో సాకులు చెప్పి తప్పించుకున్నాడు. పోనీ మా వల్ల ఏ మయినా తప్పుందా అంటే అదే లేదు. కట్నం ,కానుకల విషయంలో వాళ్ళు కోరినవన్నీ ఇచ్చాం. పైగా దీనికేం తక్కువని? అందానికీ, చదువుకీ లోటు లేదు కదా! అన్నీ నచ్చి పెళ్ళిచేసుకొని తీరా ఇప్పుడు దీన్నిలా వదిలిపెట్టేడు. ఏదైతే ఆదే అవుతుందని వూరుకొన్నాం'' అందావిడ.

''మరి వాళ్ళ పెద్దవాళ్ళేమంటారు'' అని అడిగాను.

''అతనికి తల్లీ, తండ్రీ లేరమ్మా. ఉన్న ఒక్క అన్నగారూ ఎక్కడో అస్సాంలో పెద్ద ఆఫీసరు. ఆయన్ని పెళ్ళిలోనే చూశాం. మళ్ళా చూళ్ళేదు. పోనీ బంధువుల మాట వింటాడా అంటే అసలు వాళ్ళ మాటే లెక్క చెయ్యడు. మా ఆల్లుడు. అంతా మా ఖర్మ'' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుందావిడ.

మాధవి పేరుకు తగ్గ అందగత్తె. దిదిమి దీపం పెట్టుకోవచ్చు. బి. ఏ. పాసయి, ఆస్తి ఉండి, ఎంతో అందం మంచి మనసూ ఉన్న మాధవిని


డా॥ పి. వి. కె. రావ్, B.A.

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విశారద - వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు దురభ్యాస ములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ... ...
రావూస్ క్లినిక్,
SUVARNA

ఉచితం ! ఉచితం !!
తెల్ల మచ్చలు
LALIT AYURVEDIC PHARMACY (AW)
P.O KATRI SARAI (GAYA)

రేడియో ఇంజనీరింగు

విశ్రాంతి సమయములందు మీరింటి యందుండే రేడియోను తయారు చేయ తెలుగులోనే నేర్చి, నెలకు రూ 300/-లను సంపాదించుటకు ఒక రూపాయి M-O చేసి మా PRINTED PROSPECTUS ను పొందండి
Nandagopal Radio Home
(GOVT. REGD.)
37, KAPPAL POLU CHETTY STREET,
MADRAS-600021.

ఇంకా పొడుగు ఎదగండి

New C.T. Hospital (CAP)
Azad Market, Delhi.

వదిలేసిన ఆ మూర్ఖు డెవరో నా కంతుపట్టలేదు. 'మాధవికి పెళ్ళయింది. భర్త వదిలేశాడు' అన్న నిజాన్ని హరాయించుకోలేకపోయాను.

ఇక ప్రశ్న లేస్తే బావుండదు మనసు బాధ పెట్టినదా న్నవుతాను అని వూరుకున్నాను.

ఈ లోపుగా మాధవి వచ్చి 'రమ్మ'ని తన గదిలోకి నన్ను తీసుకెళ్ళింది. తను వేసిన బొమ్మలు చూపించింది. ఎంత అందంగా వేసిం దనుకున్నారు. ఆ గదిలో బల్లమీద 'ఫోటో ఆల్బమ్' ఉంటే తిరగేశాను. ఒకచోట మాధవి పెళ్ళి ఫోటో ఉంది. ఎంతందంగా ఉందో! కేలండర్లో లక్ష్మీదేవి బొమ్మంత అందంగా ఉంది. అప్రయత్నంగా మాధవి వంక చూశాను. ఎక్కడా అందం చెక్కు చెదరలేదు. కాని కళ్ళల్లో మాత్రం దిగులు స్పష్టంగా కనబడుతోంది. ఆ ఫోటో చూశాక పేజీ తిప్పిన నాకు మాధవి మెడలో మంగళసూత్రం కడుతున్న సూత్రధారుడి ఫోటో చూశాను. అంతే! నా కళ్ళు తిరిగినట్లయింది. ఆ పెళ్ళికొడు కెవరో చెప్పమంటారా? అక్కర్లే దనుకొంటాను. మీకీ పాటికి పూర్తిగా అర్థమయి ఉంటుంది.

మాధవికి అనుమానం రాకుండా ఆల్బమ్ పూర్తిగా చూసి కాసేపు కూర్చుని వచ్చేశాను. ఇంటి కొచ్చిన నేను ఎంతసేపు ఏడ్చానో మీరా రూహించగలరా?

పెళ్ళయి, అందమయిన భార్య ఉన్నా కూడా కొత్త వేషా లెలా వేస్తారా అనుకొనేదాన్ని ఇదివరలో ఇలాంటి విషయాలు విని. ఆ విషయం నా పట్ల నిజమయ్యే సరికి నిలదొక్కుకోలేక పోతున్నాను.

శేఖరం గారూ! పెళ్ళయి ఉండీ కూడా మీరు నాతో చెలగాటా లాడ్డం మంచి పనే నంటారా! పైగా పెళ్ళి, పెళ్ళి అంటూ ఉత్తరాల్లో దంచేస్తున్నారే, మీ ఉద్దేశ మేమిటి? అందమయిన ఆడపిల్లకి నిస్వార్థ బుద్ధితో ఏ మగాడూ సాయం చెయ్యడని మీ ప్రవర్తనని బట్టి అనుకోవాల్సి వస్తోంది.

నిజంగా అన్నీ కలిసొస్తే మిమ్మల్ని పెళ్ళాడదా మనే అనుకున్నాను. నిజంగా మీతో వివాహమే జరిగిన మరుక్షణంలో నా గతేమయ్యుండే దంటారు. పోనీ నన్ను బాగానే చూస్తా రనుకొందాం! మిమ్మల్నే నమ్ముకొని, జీవితాన్ని మీతోనే పెనవేసుకొందామని అనుకొనే మాధవి బ్రతుకేం అవుతుంది. అగ్ని సాక్షిగా మాధవి మెడలో తాళి కట్టారు. పెళ్ళయిన మూడు నెలలకే ఆ అమ్మాయిని వదిలి ఒంటరిగా కాలక్షేపం చేస్తున్నారు. నా కిప్పు డనిపిస్తోంది. మీలాంటి మగవారికి ఒంటరితనం ఉండదని.

అయినా మాధవి అందంతో పోలిస్తే నేను సూర్యుడి ముందు దివిటీనే. చదువులోనూ, సిరి సంపదల్లోనూకూడా ఆమె నా కన్నా అధికురాలు. కానీ మీరు వెరైటీ కోసం తాపత్రయ పడతా రనుకుంటాను. అదే నిజమయితే అంత నీచమయిన పని ఇంకోటి లేదు.

ఉద్యోగం మా వూరి ఎం. ఎల్. ఏ. వేయించినా నాకు 'పోస్టింగ్' మా వూరిలో పడేలా చేశారని మీకు కృతజ్ఞత చెప్పాను. అదింత దూరం వస్తుం దని తెలిక మీతో సినిమాకి వచ్చాను. సినిమాలో పిచ్చి వేషా లెయ్యకుండా ప్రవరాఖ్యుడిలా కూచుంటే పెద్దమనిషే అనుకుని ధైర్యంగా ఉత్తరం రాశాను. నిజమే. నాది పొరబాటే. ఉత్తరాల్లో నా మనసులో ఉన్నది రాయడం తప్పే. కాని మీరు అప్పుడయినా నిజం తెలియబరుస్తూ నాకు ఉత్తరం రాసి ఉంటే ఎంత బాగుండేది. కనీసం నా క్షేమాన్ని కోరే మంచి స్నేహితుడిగా నన్నా నా మనసులో నిలిచి పోయేవారు.

ఒక మాట మాత్రం నిజం. నేనుకూడా చాలా మంది కన్నెపిల్లల్లాగానే పై మెరుగులు చూసి మీ మీద మనసు పారేసుకున్నాను. అది మరింత దూరం పోనందుకు ఇప్పుడు సంతోషిస్తున్నాను. నేను 'తుని' వెళ్ళకుండక పోయినా, మాధవితో పరిచయం ఏర్పడక పోయినా ఏం జరిగుండేదో తలుచుకుంటే ఒళ్ళు జలదరించిఅసహ్యం వేస్తోంది. మీ దృష్టిలో నే నెన్నోదాన్ని?

అయినా కట్టుకున్న భార్యని ఏ కారణమూ లేకుండా వదిలేసిన మగాడిని ఇంకో ఆడది నమ్మి ఎలా పెళ్ళాడు తుందనుకున్నారు? నాకు అసలు విషయం చెప్పకుండా ఏ గుళ్ళోనో తాళి కడదామనుకున్నారా లేక ఏదో ఆట బొమ్మగా ఉపయోగించుకుని విసిరి వేద్దామనుకున్నారా? ఛ. అంతా మీ అంత పిచ్చి విడిగా ఉంటారను కోవడం పొరపాటు. ఇలా రాయాల్సి వచ్చినందుకు నాకే సిగ్గుగా ఉంది.

నాకు జీవితంలోనే ఇది తొలి పాఠం. ఇక మీదట ప్రతి అడుగూ ఆలోచించే వేస్తాను.

ఇప్పటి కయినా మీరు తప్పు దిద్దుకుని మాధవిని ఆదరిస్తే ఎంతో గౌరవంగా ఉంటుంది. జరిగిందాన్ని మరిచిపోయి మాధవి భర్తగా మిమ్మల్ని గౌరవించగలదు అంతమంచి అమ్మాయిని వదిలి మీరు ఎలా ఉండగలుగుతున్నారో నాకు అర్థం కావడం లేదు.

ఏమాత్రం మానవత్వం ఉన్నా మాధవిని తీసుకు రండి. అసలు మీ కీ ఉత్తర మన్నా రాయ డానికి మీ కున్న ఒకే ఒక అర్హత—మీరు మాధవి వంటి ఉత్తమురాలి భర్త కావడమే. ప్రతి ఉత్తరంలో 'విత్ థౌజండ్ కిసెస్' అని వ్రాసేవారు. పరాయి వాళ్ళకే అన్నీ పంచి పెడితే కట్టుకున్న పెళ్ళాని కివ్వడానికి మీ దగ్గరేం మిగులుతాయి? అందువేత ఇక మీదట పరాయి ఆడవాళ్ళకి రాసే ఉత్తరాల్లో కురిపించే ప్రేమ అంతా మీ ఆవిడమీద చూపించి ఆమెని సంతోష పెట్టండి.

మీకు న్యాయ మనుకుంటే నేను రాసిన ఉత్తరాలూ, ఫోటో మీ దగ్గిర దాచుకోండి. అన్యాయం అనిపిస్తే చించి పారెయ్యండి. నాకు వివాహమంటూ జరిగితే నా భర్తకి తొలి నాడు విన్నవించేది మీ కథే కావచ్చు. అందంగా ఉండం గొప్పకాదు. ఆ అందానికి తగిన అందమయిన బుద్ధి ఉంటేనే ఆ అందానికి రాణింపు. ఈ నిజం గ్రహించమని కోరుతున్నాను.

ఇక మీదటయినా మీ పశు ప్రవృత్తికి స్వస్తి చెప్పి మాధవిని ఏలుకోండి.

అమాయకుల్లా నటించి నిజంగా అమాయకు రాళ్ళయిన నా లాంటి కన్నె పిల్లల జీవితాలతో చెలగాటా లాడకండి. ఇకమీదట అటువంటి పనులు కట్టిపెట్టండి. మీ నుండి ఇకపై ఏ లేఖ వచ్చినా మీకు నా నుండి జవాబు రాదు.

సెలవు. —బేబీ.'' ★